బీఆర్ఎస్‌లోకి పూర్వనాయకులు

- మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన తీగల భూంలింగంగౌడ్
- ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో చేరిన ఎంపీటీసీ హోళీయానాయక్

హైదరాబాద్‌లో మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న తీగల భూంలింగంగౌడ్

ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న చెట్లతిమ్మాయిపల్లి ఎంపీటీసీ హోళీయానాయక్

చేగుంట, అక్టోబర్ 21 : అభివృద్ధి, సంక్షేమం, ప్రజలకు సుపరిపాలన బీఆర్ఎస్‌తోనే సాధ్యమని గుర్తించి, పార్టీకి దూరమైన పలువురు నాయకులు తిరిగి సొంత గూటికి చేరుకుంటున్నారు. చేగుంట పట్టణానికి చెందిన తీగల భూంలింగంగౌడ్ ఇటీవల బీఆర్ఎస్ రాష్ట్రనాయకుడిగా కొనసాగి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కానీ, బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని గుర్తించిన భూంలింగంగౌడ్ శనివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ మంత్రి కేటీఆర్, మంత్రి హరీశ్‌రావు సమక్షంలో గులాలీ కండువా కప్పుకొని బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా భూంలింగౌడ్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రజలు, రైతుల అభివృద్ధి లక్ష్యంగా ఎన్ని కల హామీ ఇచ్చారన్నారు. ఇంటింటికి తాగునీరు, 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా అనేక పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న బీఆర్ఎస్ వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తుందన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి విజయానికి కృషి చేస్తామని భూంలింగంగౌడ్ తెలిపారు.

బీఆర్ఎస్‌లోకి చెట్లతిమ్మాయిపల్లి ఎంపీటీసీ...

చేగుంట మండల చెట్లతిమ్మాయిపల్లి ఎంపీటీసీ హోళీయానాయక్ కొందరి మాయమాటలు నమ్మి బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కానీ, అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని గమనించి మనస్సు మార్చుకున్నారు. ఈ మేరకు దుబ్బాకలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్, బీఆర్ఎస్ కోర్ కమిటీ ఆధ్వర్యంలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో ఎంపీటీసీ హోళీయానాయక్ చేరారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు బీఆర్ఎస్‌తోనే తీరుతాయని ఆయన అన్నారు.

ఆధారాలుంటే నగదు

- సీజ్ చేసిన రూ.కోటి 23 లక్షల నగదు విడుదల
- జిల్లా గ్రీవెన్స్ కమిటీలో ఆధారాలతో పొందవచ్చు
- సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 21 : జిల్లాలో ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం తనిఖీల్లో సీజ్ చేసిన నగదు విడుదలకు జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీ ద్వారా సరైన ఆధారాలు సమర్పించిన వారికి ఇప్పటివరకు రూ. 1,23,21,590 నగదును విడుదల చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ తెలిపారు. శనివారం కలెక్టర్ ఒక ప్రకటన జారీ చేస్తూ ఎన్నికల షెడ్యూలు వెలువడిన రోజు నుంచి ఇప్పటివరకు 70 మంది నుంచి రూ.2.05కోట్ల నగదును సీజ్ చేశామన్నారు. మిగతా వ్యక్తులు సీజ్ చేసిన నగదుకు సంబంధించి సరైన ఆధారాలు జిల్లా గ్రీవెన్స్ కమిటీలో సమర్పించి డబ్బును విడుదల చేసుకోవచ్చన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు రూ.50 వేల కంటే మించి ఆధారాలు లేకుండా తీసుకెళ్లడం లేదా రవాణా చేస్తున్న నగదును సీజ్ చేస్తామని పేర్కొన్నారు. సీజ్ చేసిన నగదుకు సంబంధించి సదరు వ్యక్తులు పూర్తి ఆధారాలను జిల్లా గ్రీవెన్స్ కమిటీలో సమర్పిస్తే, కమిటీ పరిశీలించి సరైన ఆధారాలు ఉంటే సీజ్ చేసిన నగదును విడుదల చేస్తారని కలెక్టర్ శరత్ స్పష్టం చేశారు. తనిఖీల్లో పట్టుపడిని నగదుకు పూర్తి ఆధారాలను జిల్లా గ్రీవెన్స్ కమిటీలో సంప్రదించాలని సూచించారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ అధికారులను 9100115691, 9281487272, 7799934135 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

చెక్‌పోస్టుల్లో వాహనాల తనిఖీలు

ఎన్నికల సమీక్షలో పోలీసులతో మాట్లాడుతున్న ఎస్పీ రూపేశ్

- పోలీసులకు ప్రతి ఏరియా తెలిసుండాలి
- ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలి
- సమీక్షలో సంగారెడ్డి ఎస్పీ రూపేశ్

సంగారెడ్డి, అక్టోబర్ 21 : సాధారణ ఎన్నికల్లో నేపథ్యంలో జిల్లాలోని పోలీస్‌స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న ప్రతి పోలీసుకు తన పరిధిలోని ప్రతి ప్రాంతం తెలిసుండాలని, ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలతో కలిసిమెలిసి ఉండాలని ఎస్పీ రూపేశ్ సూచించారు. శనివారం జిల్లా కార్యలయంలో పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ రూపేశ్ మాట్లాడుతూ ప్రతి పోలీసు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందించాలన్నారు. పోలీసు సిబ్బందికి విధులు నిర్వహిస్తున్న స్టేషన్ పరిధిలోని ప్రాంతాల పూర్తి సమాచారం తెలుసుకోవాలన్నారు. పోలీస్‌స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలు తమ ఏరియాపై పూర్తి అవగాహన ఉండి, అల్లర్లు సృష్టించేవారు, పాత నేరస్తులను ముందుగా గుర్తించి బైండోవర్ చేయాలన్నారు. ఎస్‌హెచ్‌వో లు ప్రతి పోలింగ్ స్టేషన్‌ను సందర్శించి పోలింగ్ రోజు సిబ్బందికి, ఓటర్లకు కావాల్సిన కనీస వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల విధులకు వచ్చిన సి బ్బందికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పోలీసులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని, విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలుంటాయన్నారు. రాత్రి వేళ ల్లో తనిఖీలు నిర్వహించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా రేడియం జాకెట్స్ ధరించాలని సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీలు అశోక్, రాములు నాయక్, సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్, పటాన్‌చెరు డీఎస్పీలు రమేశ్‌కుమార్, రఘు, వెంకట్‌రెడ్డి, పురుషోత్తం, డీసీఆర్‌బీ డీఎస్పీ బాలాజీ, ఇన్‌స్పెక్టర్ రమేశ్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శివలింగం, సీఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్సీపురంలో ఘనంగా సద్దుల బతుకమ్మ

రామచంద్రాపురం, అక్టోబర్ 21: ఆర్సీపురం డివిజన్, తెల్లాపూర్ మున్సిపల్‌లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీనివాస్‌నగర్‌కాలనీలోని సండే మార్కెట్, ఓల్డ్ ఆర్సీపురంలోని రాయసముద్రం చెరువు కట్టపై బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఆర్సీపురంలో అద్భుతంగా బతుకమ్మ తయారు చేసిన రేణుకకు రూ.20వేలు, వసంతకు రూ.15వేలు, స్వప్నకు రూ.10వేల నగదు ను కార్పొరేటర్లు పుష్పానగేశ్, సింధూ ఆదర్శ్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత గూడెం మధుసూదన్‌రెడ్డి, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ భూపాల్‌రెడ్డి సతీమణి గీతా భూపాల్‌రెడ్డి అందజేశారు. వేడుకల్లో ఏఎంసీ డైరెక్టర్ ఐలేశ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, నేతలు పరమేశ్, గోవింద్ పాల్గొన్నారు.

బతుకమ్మతో కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి కుటుంబ సభ్యులు

ఆర్సీపురంలో బతుకమ్మ విజేతలకు నగదు బహుమతులను అందజేస్తున్న కార్పొరేటర్లు పుష్పానగేశ్, సింధూఆదర్శ్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత గూడెం మధుసూదన్‌రెడ్డి

కాలరాత్రి అవతారంలో దుర్గామాత

కాలరాత్రి రూపంలో

వనదుర్గామాత

- దుర్గామాతకు పూజలు చేసిన మాధవానందస్వామి

పాపన్నపేట, అక్టోబర్ 21 : ఏడుపాయల వనదుర్గాభవానీమాత శనివారం కాలరాత్రి రూపంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మూల విరాట్ దుర్గామాతతోపాటు శరన్నవరాత్రులు నిర్వహిస్తున్న ఉత్సవ విగ్రహాన్ని కాలరాత్రి(దుర్గాదేవి) రూపంలో అలంకరిచారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బాలాగౌడ్, ఈవో మోహన్‌రెడ్డి భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. తొగుట పీఠాధిపతి మాధవానందస్వామి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో భక్తులకు అన్నదానం కల్పించారు.

దుర్గామాతకు పూజలు నిర్వహిస్తున్న మాధవానందస్వామి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★Hyd., బాలానగర్ మండలం, ద్వారకామాయి ఆఫీసర్స్ కాలనీలో 300 Sq.yds. ఓపెన్ ప్లాట్ W/F (45'x60), పక్కా టైటిల్, LRS 6 నెలలు టైమ్, డైరెక్ట్ ఓనర్. Cont: 9441922102.
NT-081

BUSINESS OFFER

★ప్రముఖ కంపెనీలో.. ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్‌గా నెలకు మీ పెట్టుబడిపై 10% డివిడెండ్, ప్రతిరోజు ఆదాయం, 24/7 any time బ్యాంక్ ద్వారా విత్ డ్రా. Free ట్రైనింగ్: 9392870811.
NT-318050

KIDNEY STONES

★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

WANTED

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో॥ + వ॥ + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657

IN THE COURT OF THE Hon'ble Prl..JUNIOR CIVIL JUDGE, AT: SANGAREDDY
O.S.No. 454 of 2020

Between;
Smt.Talari Pentamma & Others ...Plaintiffs
And
Nayakwadi Laxmi& others ...Defendants

Notice

To,
1. Sri. Bacha Manik Rao, S/o. B. Gopal, age 46 yrs, Occ. Business, R/o.H.No. 13-3, Venkateshwara Colony, Patancheru Village, Sangareddy Dist.TS., 2. M/s. Kamadhenu Constructions, Regn. no. 282/ 2015, Partnership Firm at H.No. 2- 29/1, Near G.P.Office, Pocharam Village, Patancheru Mandal, Sangareddy Dist.TS. Represented by its Partners; 1.Sri.A. Ravinder Reddy, S/o.Chandrareddy, Age 57 Yrs, Occ. Business, R/o.H.No.2-29/1, Near G.P.Office, Pocharam Village, Patancheru Mandal, Sangareddy Dist. TS.2.Sri. Yash Guptha, S/o. Hemanth Kumar, Age 30 Yrs, Occ. Business, R/o H.No.2-29/1, Near G.P.Office, Pocharam Village, Patancheru Mandal, Sangareddy Dist. TS. 3.Sri.B.Srishailam, A/o. Komaraiah, Age 62 Yrs, Occ. Private Employee, R/o. H.No.2-31, Pocharam Village, Patancheru Mandal, Sangareddy Dist. TS. Please take notice that the above case is posted for your Appearance on **20/11/2023** before the Hon'ble court at 10-30 AM. If you fail to Appear and defend the case, the case will be decided Exparte against you.

// by Order of the Court//
Sd/- **P.JAIPAL REDDY,** Advocate
SANGAREDDY. **Cell: 9440003620**